ప్రజల గుండెచప్పుడు 'వైఎస్సార్‌సీపీ'

- ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- ఎమ్మెల్యే కాటసాని ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబరాలు



కోవెలకుంట్లలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే, జెడ్పీచైర్మన్

కోవెలకుంట్ల: పేద ప్రజల గుండెచప్పుళ్ల నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ పుట్టిందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. పదమూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని 14వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా మంగళవారం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కోవెలకుంట్ల పట్టణంలో ఎమ్మెల్యే కాటసాని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు బాబులాల్, రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, న్యాయవిభాగ జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, భీమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి తదితరులతో కలిసి పార్టీ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే కాటసాని పార్టీ జెండా ఎగుర వేసి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి ప్రజల పక్షాన నిలిచిందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్ర ద్వారా అన్ని వర్గాల ప్రజల కష్ట, నష్టాలను స్వయంగా తెలుసుకుని పార్టీ అధికారంలోకి రాగానే నవరత్న పథకాలను అమలు చేసి పేదల కుటుంబాల్లో వెలుగులునింపారన్నారు. ఇచ్చిన హామీలతో ఇవ్వని మరెన్నో హామీలు అమలు చేసిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు. అదేవిధంగా కలుగొట్ల గ్రామంలోనూ వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఎల్వీ సుధాకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, లోకేశ్వరరెడ్డి, బాలమద్దిలేటి, వైఎస్సార్‌సీపీ నాయకులు సహదేవరెడ్డి, చిక్కేపల్లి రామకృష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, పొట్టిపాటి శ్రీనివాసరెడ్డి, సుబ్బారెడ్డి, దేవరాజు, వెంకటేశ్వరరెడ్డి, వల్లంపాడు రామిరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించాలి

కొలిమిగుండ్ల: త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం కొలిమిగుండ్లలోని షిర్డీసాయి ఫంక్షన్ హాల్‌లో జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డితో కలిసి ముఖ్యనాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 14న బనగానపల్లె పట్టణానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరవుతున్నారని చెప్పారు. సీఎం వైఎస్ జగన్ వల్లే నియోజకవర్గంలో రూ.1,645 కోట్లు సంక్షేమ పథకాల రూపంలో ప్రజల అకౌంట్లలో జమ చేయడంతో పాటు వందల కోట్లతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేశామన్నారు. నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి మనం చేసిన మేలును వివరించి ప్రజలను సభకు తీసుకొచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. మన జన సందోహాన్ని చూసి ప్రత్యర్థుల గుండెల్లో వణుకు పుట్టాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకులు బాబులాల్,జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి,జేసీఎస్ మండల కన్వీనర్ మొలక రాజారెడ్డి,మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు లాయర్ మహేశ్వరరెడ్డి,జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి,నాయకులు ఉలవల నరసింహుడు,వెంకట లక్ష్మిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు,నాయకులు పాల్గొన్నారు.

డోన్ : నిరుపేద, మధ్యతరగతి ప్రజలు, శ్రామికులు, రైతుల ఆశలను నెరవేర్చేందుకు వైఎస్సార్‌సీపీ ఆవిర్భవించిందని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, మంత్రి బుగ్గన తనయుడు అర్జున్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్వగృహంలో దివంగత వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే కంబాలపాడు సర్కిల్, కోట్లవారిపల్లెలో దివంగత వైఎస్ఆర్ విగ్రహానికి కూడా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ పీడిత ప్రజల ఆకలి, ఆవేశం నుండే వైఎస్సార్‌సీపీ ఆవిర్భవించిందన్నారు. మహా నేత వైఎస్ఆర్ తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమాజంలోని అన్ని వర్గాల ఆర్థికాభివృద్ధి కాంక్షించి పార్టీని ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, నంద్యాల జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు పోస్టుప్రసాద్, సీనియర్ నాయకులు మిట్టా రవికుమార్, చెన్నయ్య, దినేష్‌గౌడ్, రాజవర్ధన్, విశ్వనాథ్‌రెడ్డి, ఎద్దుల రాజేంద్రనాథ్‌రెడ్డి, మల్యాల శ్రీనివాసరెడ్డి, మహేంద్ర పాల్గొన్నారు.



వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బేతంచెర్ల : సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా కుల మతాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందజేస్తున్నారని స్టేట్ ఉర్దూ అకాడమీ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్లు ముర్తుజావలీ, ఖాజా, గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బాబు రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీకృష్ణ అన్నారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండలంలోని నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుండి నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి పాతబస్టాండులో జెండాను ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రంగస్వామి, వార్డు కౌన్సిలర్ చింతల నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వరరెడ్డి, నాయకులు లక్ష్మిరెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి, గూని నాగరాజు, దస్తగిరి, హరి, హెన్రీబాబు, నడ్డి శ్రీను ,భాస్కర్, ముస్తఫా, భాస్కర్ రెడ్డి, కృష్ణమూర్తి, సలీమ్, రవి తదితరులు పాల్గొన్నారు.



కంబాలపాడు సర్కిల్లో వైఎస్ఆర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం



వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ప్యాపిలిలో..

ప్యాపిలి: రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అందాలన్నా వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం అని జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం పా ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పరస్పరం పంచుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వి. శ్రీనివాసరెడ్డి, బషీర్, రామ్మూర్తి, షాషా, గండికోట రామాంజనేయులు, బోరెడ్డి కృష్ణారెడ్డి, జాకీర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ప్యాపిలిలో కేక్ కట్ చేస్తున్న జెడ్పీటీసీ తదితరులు

- మండల పరిధిలోని జలదుర్గం గ్రామంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ రసూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సలవాది లక్ష్మణ్, టైలర్ ఖలీల్, వెంకటేశ్, హుసేన్‌పీరా, మాబు సాహెబ్, ఈదుర్ సాహెబ్, వలి, రామానాయుడు, హుసేన్‌పీరా, అలీ,మస్తాన్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

గుండెపోటుతో వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని తిమ్మనాయినపేటకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఉప్పర కేశవ(52) మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. రోజు మాదిరిగానే కేశవ పసుపు పంటకు సంబంధించిన కూలి పనికి వెళ్లాడు. పని ముగించుకొని తోటి కూలీలతో ఇంటికి నడిచి వస్తుండగా మార్గమధ్యలో ఒక్క సారిగా కుప్పకూలి అక్కడే మృత్యువాత పడ్డాడు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి వీరాభిమానిగా ఉంటున్నాడు. గతంలో టీడీపీ నాయకులు మోకాళ్ల ఆపరేషన్ కోసం రూ.2లక్షలు ఇప్పిస్తాం మా పార్టీలోకి రావాలని ఆశ చూపినా వెళ్లలేదని గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి గ్రామానికి చేరుకొని మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

డోన్ రూరల్ : మండల పరిధిలోని ఎర్రగుంట్ల వద్ద ఆ గ్రామానికి చెందిన యువకుడు విజయ్ రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. గ్రామ సమీపంలో మోటార్ బైక్‌పై డోన్ పట్టణానికి వెళ్తుండగా లారీ ఢీ కొనడం ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. తలకు తీవ్రంగా గాయాలు కావడంతో వెంటనే డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. పరిశీలించిన డాక్టర్లు కర్నూలుకు తరలించినట్లు తెలిపారు.

పరామర్శ

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె పట్టణంలోని కొండపేట పింజరిపేట కాలనికి చెందిన పోస్టల్ ఏజెంట్ సంట్టెన్న(60)గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు వైఎస్సార్‌సీపీ యువనేత కాటసాని ఓబులరెడ్డి మృతుడి ఇంటి వద్దకు వెళ్లీ మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో భానుముక్కల సహకారం సంఘం చైర్మన్ నీలిశ్రీనివాసులు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకలు పక్కీర తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం

డోన్ : పట్టణ ప్రజలు ఆస్తి, కుళాయి పన్నులను సకాలంలో చెల్లించినట్లయితే మరింత మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు వీలవుతుందని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం అన్నారు. స్థానిక నాల్గవ వార్డులో మంగళవారం ఆయన అధికారులతో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వార్డులో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై ఆరాతీశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బద్దల సుబ్బలక్ష్మి, వార్డు ఇన్‌చార్జీ బద్దల రాముడు, మున్సిపల్ డీఈ రసూల్, ఏఈ సతీష్ పాల్గొన్నారు.

అన్నదాత సంక్షేమానికి ప్రాధాన్యత



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

బనగానపల్లె : అన్నదాత సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యనిచ్చిందని, సీఎం వైఎస్ జగన్ రైతుపక్షపాతిగా పేరుగాంచారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పలుకూరు సచివాలయం-2లో మంగళవారం ఏర్పాటు చేసిన ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పీఎస్ నారాయణమ్మ, రైతులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి



గడప గడపకు సంక్షేమ బ్రోచర్లను అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా

కోవెలకుంట్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నవరత్నాలతో ప్రతి కుటుంబానికి మేలు చేసిందని, రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మరోసారి ఆశీర్వదించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం కోవెలకుంట్లలోని సంతపేట, వడ్డెవీధి, జెండామాను, బాబానగర్, తదితర ప్రాంతాల్లో 'మేము సిద్ధం మా బూతు సిద్ధం' కార్యక్రమాన్ని నిర్వహించారు. కర్రాతోపాటు గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, న్యాయవిభాగ జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డికలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గువ్వల రామకృష్ణారెడ్డి, దశరథరామిరెడ్డి, వార్డుమెంబర్ షరీఫ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాటుసారా స్వాధీనం

అవుకు: మండల పరిధిలోని రామాపురం గ్రామంలో 50 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ కిరణ్ బాబు మంగళవారం తెలిపారు. మహేష్ అనే వ్యక్తి తన ఇంటివద్ద నాటుసారా అమ్ముతున్నాడని సమాచారం రావడంతో దాడులు నిర్వహించామన్నారు. అతని నుంచి సారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ తెలిపారు.

సీఎం పర్యటనను విజయవంతం చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

కోవెలకుంట్ల: బనగానపల్లె పట్టణంలో ఈనెల 14న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను సమష్టిగా విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్‌హాలులో మండలంలోని గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు బాబులాల్, రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, న్యాయ విభాగ జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, భీమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి తదితరులతో సీఎం పర్యటనపై ఎమ్మెల్యే చర్చించారు. అనంతకం ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ స్థానిక క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈబీసీ నేస్తం పథకానికి సంబంధించిన ఆర్థిక సాయాన్ని బటన్‌నొక్కి నేరుగా అక్కా చెల్లెమ్మల ఖాతాల్లో జమ చేస్తారని వెల్లడించారు. ఆయా గ్రామాల నాయకులు, బూత్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు కలిసికట్టుగా ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి సీఎం పర్యటన అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అబ్దుల్ సత్తార్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎల్వీ సుధాకర్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, లోకేశ్వరరెడ్డి, బాలమద్దిలేటి, వైఎస్సార్‌సీపీ నాయకులు చిక్కేపల్లి రామకృష్ణారెడ్డి, ప్రసాదరెడ్డి, భీమునిపాడు అనిల్‌కుమార్‌రెడ్డి, అమడాల శంకరయ్య, భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, హరినాథరెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాజేంద్రనాథరెడ్డి, రాంమోహన్‌రెడ్డి, ఈర్నపాటి సుబ్బరాయుడు, గుంజలపాడు రామసుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, పేరా నాగర్జున రెడ్డి, డీవీ శేషిరెడ్డి, మోహన్‌రెడ్డి, శ్రీరాముల అబ్రహం , వీరారెడ్డి, గువ్వల రామకృష్ణారెడ్డి, అక్బర్ బాషు, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

సంజామల: బనగానపల్లె పట్టాణానికి ఈ నెల 14న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వస్తున్నారని, సీఎం పర్యటనను విజయవంతం చేద్దామని ఎమ్మె ల్యే కాటసాని రామిరెడ్డి వైఎస్సార్‌సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రం సంజామల ఏంపీడీఓ కార్యలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘనాయకులు, బూత్ కన్వీనర్‌లతో ఎమ్మెల్యే కాటసాని సీఎం పర్యటనపై చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బనగానపల్లెలోని క్రీడామైదానంలో నిర్వహించే బహిరంగకు ప్రతి ఇంటి నుంచి ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బనగానపల్లె నియోజకవర్గం పరిశీలకుడు, నంద్యాల జిల్లా జేసీఎస్ కో ఆర్డినేటర్ బాబులాల్, జెడ్పీ మాజీ చైర్మన్ మల్కిరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ గుండం సూర్య ప్రకాష్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగ కార్యదర్శి సిద్దం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ చిన్న బాబు, రాజశే ఖర్ రెడ్డి, ముక్కమల్ల మాజీ సర్పంచ్ పోచా వెంకట్రామిరెడ్డి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ గౌరిగారి నాగేశ్వర్ రెడ్డి, గౌరిగారి వేంకటేశ్వర్ రెడ్డి, సత్యమయ్య, ముచ్చలపూరి దొర, నరసింహారెడ్డి, శివరామిరెడ్డి, తులసి రెడ్డి, గొవర్ధన్ రెడ్డి, శేఖర్‌రెడ్డి, రామసుందర్ రెడ్డి, దేశాయ్ రెడ్డి,నాగిరెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవుకు: బనగానపల్లెలో ఈనెల 14వ తేదీన జరిగే సీఎం పర్యటనను విజయవంతం చేద్దామని, ప్రతిపల్లె నుంచి జనం తరలివచ్చేలా వైఎస్సార్‌సీపీ శ్రేణులు కృషి చేయాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో మంగళవారం అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డిలతో కలిసి అన్ని గ్రామాల నాయకులతో, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బనగానపల్లె పట్టణంలోని హైస్కూల్ గ్రౌండ్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేశామన్నారు.

బనగానపల్లెలో జరిగే సీఎం పర్యటనను విజయవంతం చేద్దామని వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని చల్లా కార్యాలయంలో ఉప్పలపాడు, జూనూతల, కొండమనాయునిపల్లె గ్రామాల నాయకులు, కార్యకర్తలతో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు చల్లా సూర్య ప్రకాశ్ రెడ్డితో కలిసి చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి సమావేశమయ్యారు.

పశుగ్రాసం దగ్ధం

బనగానపల్లె రూరల్ : మండలంలోని కైప గ్రామ శివారు ప్రాంతంతో బుధవారం ప్రమాద శాత్తు రెండు భారీ గడ్డివాములు (పశుగ్రాసానికి)అంటూకొవడంతో తెలుగు మధు అనే రైతుకు తీవ్ర ఆస్తి నష్టం వాటిల్లింది. గ్రామస్తుల వివరాలకు మేరకు రైతు తెలుగు మధు సుమారు 250 ట్రాక్టర్ల పశుగ్రాసాన్ని కొనుగోలు చేసి గ్రామ శివారు ప్రాంతంలో రెండు భారీ గడ్డి వాములుగా నిల్వ ఉంచారు. అయితే ప్రమాదశాత్తు గడ్డివాములకు నిప్పంటుకొని క్షణాల్లో భారీగా మంటలు వ్యాపించాయి. గమనించిన స్థానికులు బనగానపల్లె అగ్నిమాపకశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అగ్ని మాపకశాఖ అధికారులు వెంటనే ప్రమాదస్థలానికి చేరుకొని ఇతర గడ్డివాములకు వ్యాపించకుండా అదుపులోకి తెచ్చారు. ఇదే గ్రామానికి చెందిన కలుగొట్ల సుబ్బరాయుడు రైతుకు చెందిన మోటార్ సైకిల్ కూడ ఈ మంటల్లో పూర్తిగా దగ్ధమైన్నట్లు స్థానికులు తెలిపారు. దగ్ధమైన గడ్డివాముల విలువ సుమారు రూ.20 లక్షలు ఉంటుందని, బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు అగ్నిమాపక శాఖ అధికారి నరసింహులు తెలిపారు.

బాధిత రైతుకు రూ.50వేలు అందజేసిన కాటసాని ఓబులరెడ్డి

గడ్డివాములు దగ్ధమైన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు వైఎస్సార్‌సీపీ యువనేత కాటసాని ఓబులరెడ్డి హుట హుటిన కైప గ్రామానికి చేరుకొని బాధితర రైతు తెలుగు మధును పరామర్శించారు. బాధిత రైతు తెలుగు మధుకు తనవంతు సాయంగా రూ.50వేలు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు అంబటి రవికుమార్‌రెడ్డి, దుర్గా, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, రమణారెడ్డి, ప్రతాప్‌యాదవ్, వలసల శ్రీనివాసరెడ్డి, సుబ్బరామిరెడ్డి, సత్య నారాయణరెడ్డి తదితర వైఎస్సార్‌సీపి నాయకులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించండి



ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న బుగ్గన అర్జున్‌రెడ్డి

డోన్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో అభివృద్ధిలో డోన్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచిందని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు అర్జున్‌రెడ్డి తెలిపారు. మంగళవారం డోన్ పట్టణ పరిధిలోని 10, 11వ వార్డు కొండపేటలో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ఆధ్వర్యంలో గడప గడపకు వైఎస్సార్‌సీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శేషు థియేటర్ ఎదురుగా ఫ్లైఓవర్ కింద జరిగిన సమావేశంలో ఆయన ప్రచార రథంపై నుంచి మాట్లాడారు. ఏ ఇంటికి వెళ్లినా పేద, మధ్య తరగతి ప్రజల ముఖంలో ఆనందం వెల్లివిరుస్తుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాల కార్యక్రమాల ద్వారానే సాధ్యమైందన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు పోటీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన స్థానికులను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్‌హుసేన్, కౌన్సిలర్లు బుర్రు రమాదేవి, మౌలాబీ, మహేశ్వరరెడ్డి ఫాతిమాబీ, రైల్వే నాగేంద్ర, దినేష్‌గౌడ్, వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు పోస్టుప్రసాద్, నాయకులు సతీష్, రాజేష్, బుర్రు శ్రీధర్‌నాయుడు, జనార్దన్, ఫారెస్టర్ మౌళాలి, డీలర్ రవి తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య లేకుండా చర్యలు



మంచినీటి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీచైర్మన్ పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: గ్రామీణ ప్రాంత ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో అన్ని చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. అవుకు రిజర్వాయర్ నుంచి రూ.10.40 కోట్లతో మూడో ఫేజ్ కింద గ్రామాలకు తాగునీటి సరఫరా అందించేందుకు కొలిమిగుండ్ల మోడల్ స్కూల్ సమీపంలో ఏర్పాటు చేసిన 2.50 లక్షల లీటర్ల సామర్థ్యం గల గ్రౌండ్ లెవల్ సంప్, పంప్‌హౌస్‌ను మంగళవారం పూజలు నిర్వహించి ప్రారంభోత్సవం చేశారు. వారు మాట్లాడుతు ఈస్కీంతో కొలిమిగుండ్ల మండలంలోని బెలుం శింగవరం, ఇటిక్యాల, కనకాద్రిపల్లె, రాఘవరాజుపల్లె, అంకిరెడ్డిపల్లె, తుమ్మలపెంట, బందార్లపల్లె,చింతలాయిపల్లె,తిమ్మనాయినపేట గ్రామాలకు మంచినీటి సరఫరా జరుగుతుందన్నారు. బెలుం నుంచి కొలిమిగుండ్ల ఉన్నత పాఠశాల వరకు ఏర్పాటు చేసిన పైపులైన్ సరిగా లేక తరచూ లీకేజీలు అవుతుండటంతో రూ.1.70 కోట్లు ఖర్చు చేసి కొత్తగా పైపులైన్ ఏర్పాటు చేయించామన్నారు. నియోజకవర్గంలోని కొలిమిగుండ్ల,అవుకు,సంజామల మండలాల్లో 50 గ్రామాలకు మూడు ఫేజ్‌ల్లో రూ.38.5 కోట్లు ఖర్చు చేసి తాగునీటి సరఫరా కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కొలిమిగుండ్ల, అవుకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు సుబ్రమణ్యం, కరీముల్లా, కాంట్రాక్టర్ మహేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకులు బాబులాల్, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు లాయర్ మహేశ్వరరెడ్డి, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పేరం సత్య నారాయణరెడ్డి,నందిపాడు సర్పంచ్ గుర్విరెడ్డి, నాయకులు తోట మల్లేశ్వరరెడ్డి, యాతం పెద్దిరెడ్డి, పేరం నంద కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్క,చెల్లెమ్మల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మహిళలకు వైఎస్సార్ చేయూత చెక్కును అందజేస్తున్న దృశ్యం

ప్యాపిలి: అక్క,చెల్లెమ్మల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, జెడ్పీటీసీ సభ్యులు బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. స్థానిక షాదీఖానాలో మంగళవారం వైఎస్సార్ చేయూత నాలుగో విడత మెగా చెక్కును వారు మహిళలకు అందజేశారు. ఎంపీడీఓ సాయిమనోహర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. 45 సంవత్సరాలు నిండిన మహిళలకు ఏడాదికి ప్రతి ఏటా రూ. 18,750 చొప్పున వారి ఖాతాల్లోకి జమ చేస్తున్నారని వారు తెలిపారు. అనంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఏపీఎం కృష్ణమూర్తి, హుసేనాపురం సింగిల్‌విండో అధ్యక్షులు బాలయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టొద్దు

బేతంచెర్ల: సోషల్ మీడియాలోని ఫేస్ బుక్, వాట్సఫ్, ట్విట్టర్, ఇన్‌స్టాగామ్ వేదికగా వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం, కులాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం చేయరాదని సీఐ ప్రియతం రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శివ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ, టీడీపీ, జనసేన, సీపీఐ, సీపీఎం పార్టీల సోషల్ మీడియా సభ్యులతో సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ ఫేక్ వార్తలను షేర్ చేయడం, పోస్ట్ చేయడం, ఫార్వర్డ్ చేయడం లాంటివి చేయకూడదు. పోస్టులు పెట్టే వారిపైన జిల్లా కేంద్రం నుంచి నిఘా ఉంటుందని, తగిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.

సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు కవాతు

కోవెలకుంట్ల: త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కోవెలకుంట్ల మండలం రేవనూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం పోలీసు కవాతు నిర్వహించారు. బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్‌కుమార్‌సింగ్, రేవనూరు, కోవెలకుంట్ల ఎస్ఐలు రాంమోహన్‌రెడ్డి, వరప్రసాద్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు కలుగొట్ల, రేవనూరు గ్రామాల్లో కవాతు చేశారు. గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు.

సంజామల: మండల పరిధిలోని ఆల్వకొండ, ఆర్.లింగందిన్నె, కానాల గ్రామాలలో మంగళవారం పోలీసులు కావాతు నిర్వహించారు. సీఐ జయచంద్ర,ఎస్ఐ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సమస్యాత్మక గ్రామాలలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు.

మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఆదాయం రూ.14.46లక్షలు

బనగానపల్లె రూరల్ : మండలంలోని యాగంటిలో క్షేత్రంలో ఈ నెల 7నుంచి 11వ తేదీ వరకు నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ద్వారా ఆలయానికి రూ.14.46లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఉత్సవాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని అలయ పర్యవేక్షణాధికారి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో లెక్కించి వివరాలను వెల్లడించారు.

ఊపిరాడక శిశువు మృతి

బేతంచెర్ల: పట్టణంలోని ఓ కాలనీకి చెందిన ఓ మహిళ పురిటి నొప్పులతో బాధపడుతూ మంగళవారం తెల్లవారుజామున ఆసుపత్రికి వచ్చింది. అయితే ఉదయం 9:30 గంటల సమయంలో వైద్యులు పరీక్షలు చేసి 10 గంటలకు కష్ట కాన్పు చేశారు. ప్రసవ సమయంలో శిశువు ఊపిరి తీసుకోలేక పోవడంతో మృతి చెందినట్లు ఆసుపత్రి సిబ్బంది, కుటుంబ సభ్యులు తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు

డోన్ రూరల్ : కుల, మతాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని వైఎస్సార్ సీపీ నాయకులు మధుసూదన్‌రెడ్డి, వెంకటరమణశెట్టి, మహేశ్వరరెడ్డి అన్నారు. కొచ్చెర్వు గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.